# 10 పరిశ్రమలు

1. పరిశ్రమలు 3 రకాలు. అవి **వ్యవసాధార, ఖనిజాధార, అటవీ ఆధార పరిశ్రమలు.**
2. వ్యవసాయాధార పరిశ్రమలు **వస్త్రాలు, పంచదార, పొగాకు, రబ్బరు, తోళ్ళు, పాడి పరిశ్రమ.**
3. ఖనిజాధార పరిశ్రమలు **ఇనుము–ఉక్కు, సిమెంటు, పెట్రో రసాయనాలు, విద్యుత్ ఉపకరణాల పరిశ్రమలు.**
4. అటవీ ఆధార పరిశ్రమలు **అగ్గిపెట్టెలు, కాగితం పరిశ్రమ, క్రీడా పరికరాలు, లక్క పరిశ్రమ, తేనె పరిశ్రమ.**
5. వస్త్ర పరిశ్రమ కేంద్రీకృతమైన ప్రాంతం **ముంబాయి, అహమ్మదాబాదు.**
6. **రాజమండ్రిలో** A.P. కాగితంమిల్లు కలదు.
7. సిమెంటు పరిశ్రమకు కావాల్సిన ముడిపదార్థాలు **సున్నపురాయి, డోలమైటు, జిప్సం, చైనా మట్టి, బొగ్గు.**
8. ఇనుము ఉక్కు పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలు **ఇనుము, మాంగనీసు, క్రోమైటు, కోకింగ్ బొగ్గు, సున్నపురాయి.**
9. సిమెంటు, ఎరువుల పరిశ్రమలో ఉపయోగించు ఖనిజము **జిప్సం.**
10. 1904 లో భారతదేశంలో మొదటి సిమెంటు కర్మాగారం **చెన్నై** లో స్థాపించారు.
11. **సున్నపురాయి** సిమెంటు పరిశ్రమకు అవసరమైన ముడిపదార్థం.
12. బ్లీచింగ్ పౌడర్ తయారీకి ఉపయోగించే ఖనిజము **మాంగనీసు.**
13. వస్త్రపరిశ్రమ కేంద్రీకృతమైన ప్రాంతం **ముంబాయి, అహ్మదాబాద్.**
14. భారతదేశంలో మొదటి నూలు మిల్లు **కోల్‌కతాలో 1818** లో స్థాపించినారు.
15. భారతదేశంలో మొదటి ఇనుము–ఉక్కు పరిశ్రమ **జంషెడ్ పూర్ లో 1907** లో స్థాపించినారు.
16. జర్మనీ సహాయంతో **రూర్కెలా** ఇనుము–ఉక్కు కర్మాగారం (ఒరిస్సాలో) 1959 వ సంవత్సరంలో స్థాపించారు.
17. పశ్చిమబెంగాల్‌లోని దుర్గాపూర్ ఇనుము ఉక్కు పరిశ్రమను **ఇంగ్లాండ్ సహాయంతో** 1959వ సంవత్సరంలో స్థాపించారు.
18. ఛత్తీస్‌ఘర్‌లోని భిలాయ్ ఇనుము ఉక్కు పరిశ్రమను **రష్యా** సహాయంతో **1959**వ సంవత్సరంలో స్థాపించారు.
19. జార్ఖండ్‌లోని బొకారో ఇనుము ఉక్కు కర్మాగారంను **రష్యా** సహకారంతో **1964** లో స్థాపించారు.
20. భారతదేశంలో పెద్ద నూనెశుద్ధి కర్మాగారం **మధుర (U.P.)**లో గలదు.
21. అసోం లోని నూన్‌మతి అనేది ఒక **చమురు శుద్ధి** కర్మాగారం.
22. **ఛోటానాగపూర్** పారిశ్రామికప్రాంతాన్ని పశ్చిమ జర్మనీలోని **రూర్‌తో** పోలుస్తారు
23. శిల్కు (పట్టు) పరిశ్రమ అభివృద్ధి చెందిన రాష్ట్రం **కర్ణాటక.**
24. హిందూస్థాన్ షిప్ యార్డ్ నౌకా నిర్మాణ కేంద్రం **విశాఖ పట్టణంలో** కలదు.
25. గార్డెన్‌రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్ నౌకా నిర్మాణ కేంద్రం **కోల్‌కతాలో** కలదు.
26. కొచ్చిన్ షిప్‌యార్డ్ నౌకా నిర్మాణ కేంద్రం **కొచ్చిన్** లో కలదు.
27. మజగావ్ డాక్ నౌకా నిర్మాణ కేంద్రం **ముంబై** లో కలదు.
28. **TISCO** : Tata Iron And Steel Company
    తాతా ఇనుము ఉక్కు కర్మాగారము.
29. **IISCO** : Indian Iron And Steel Company
    భారత ఇనుము ఉక్కు కర్మాగారము.
30. **SEZ** : Special Economic Zone
    ప్రత్యేక ఆర్థిక మండలి.









అగ్గిపెట్టల పరిశ్రమ
















K.S BOOKS BY K. SURESH - 9441775926

**1. వ్యవసాయాధార పరిశ్రమలు ఏవి?**

జ. **వ్యవసాయాధార పరిశ్రమలు :**

1. వస్త్రాలు.
2. పంచదార
3. పొగాకు
4. రబ్బరు
5. తోళ్ళు
6. పాడి పరిశ్రమ.







**2. ఖనిజాధార పరిశ్రమలు ఏవి?**

జ. **ఖనిజాధార పరిశ్రమలు**

1. ఇనుము–ఉక్కు పరిశ్రమ.
2. సిమెంటు పరిశ్రమ.
3. పెట్రో రసాయనాల పరిశ్రమ.
4. విద్యుత్ ఉపకరణాల పరిశ్రమ.







**3. అటవీ ఆధార పరిశ్రమలు ఏవి?**

జ. **అటవీ ఆధార పరిశ్రమలు**

1. అగ్గిపెట్టల పరిశ్రమ.
2. కాగితం పరిశ్రమ.
3. క్రీడా పరికరాల పరిశ్రమ.
4. లక్క పరిశ్రమ.
5. తేనె పరిశ్రమ.







**4. పారిశ్రామిక ప్రాంతం అంటే ఏమిటి?**

జ. **పారిశ్రామిక ప్రాంతం** : ఒకే పరిశ్రమ భారీగాగాని, అనేక పరిశ్రమలు ఎక్కువగా గానీ ఏర్పాటు చేయబడిన ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతం అంటారు.




**5. భారతదేశంలోని ప్రధాన పారిశ్రామిక ప్రాంతాలేవి?**

జ. **భారతదేశం – ప్రధాన పారిశ్రామిక ప్రాంతాలు**

భారత దేశంలో ప్రధానంగా ఆరు పారిశ్రామిక ప్రాంతాలు కలవు. అవి

1. హుగ్లీ పారిశ్రామిక ప్రాంతము.
2. ముంబై–పూనా పారిశ్రామిక ప్రాంతము.
3. అహ్మదాబాదు–బరోడా పారిశ్రామిక ప్రాంతము.
4. మధురై–కోయంబత్తూరు–బెంగుళూరు పారిశ్రామిక ప్రాంతము.
5. చోటా నాగపూర్ పారిశ్రామిక ప్రాంతము.
6. మధుర–ఢిల్లీ–అంబాలా పారిశ్రామిక ప్రాంతము.

**6. ప్రధాన నౌకా నిర్మాణ కేంద్రాలేవి?**

జ. ప్రధాన నౌకా నిర్మాణ కేంద్రాలు: 4. అవి

1. హిందూస్థాన్ షిప్ యార్డ్ : విశాఖ పట్నం.
2. గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్ : కోల్‌కతా.
3. కొచ్చిన్ షిప్ యార్డ్ : కొచ్చిన్.
4. మజగావ్ డాక్ : ముంబై.










K. S. BOOKS BY K. SURESH - 9441775926










**7. పంచదార పరిశ్రమ స్థాపన చెరకు పండే ప్రాంతాల సమీపంలోనే పరిమితమైంది. ఎందుచేత?**

జ. 1. పంచదార పరిశ్రమ చెరకుపై ఆధారపడి ఉంది.
2. చెరకును నరికిన వెంటనే ఫ్యాక్టరీకి చేర్చాలి.
3. ఆలస్యమైతే చెరకులోని సుక్రోజ్ తగ్గి పోతుంది.
4. సుక్రోజ్ తగ్గితే పంచదార దిగుబడి తగ్గిపోతుంది.
5. అందువల్ల పంచదార పరిశ్రమ స్థాపన చెరకు పండే ప్రాంతాల సమీపంలోనే పరిమితమైంది.




**8. నౌకానిర్మాణ పరిశ్రమకు అనుకూలమైన పరిస్థితులు ఏవి?**

జ. **నౌకానిర్మాణ పరిశ్రమకు అనుకూలమైన పరిస్థితులు**
1. లోతైన సముద్ర ప్రాంతం.
2. సమీపంలో విశాలమైన ప్రదేశం.
3. ముడి పదార్థాలు లభించే ప్రదేశం.
4. నిపుణులైన, చౌకగా లభించే శ్రామికుల లభ్యత.




**9. ముంబాయి, అహమ్మదాబాద్ పరిసరాలలో నూలు వస్త్రపరిశ్రమ అభివృద్ధి చెందుటకు అనుకూల పరిస్థితులేవి?**

జ. **ముంబాయి, అహమ్మదాబాద్ పరిసరాలలో నూలు వస్త్రపరిశ్రమ అభివృద్ధి చెందుటకు అనుకూల పరిస్థితులు:**

1. **ముడిప్రత్తి లభ్యత:**
ఈ ప్రాంతం నల్లరేగడి నేలలను కలిగిఉంది. అందువలన ఈప్రాంతంలో ముడి ప్రత్తి బాగా లభిస్తున్నది.

2. **రవాణా సౌకర్యాల అభివృద్ధి:**
ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాలు కలవు.




3. **ఓడరేవుల అభివృద్ధి:**
వస్త్రాలను ఎగుమతి, దిగుమతి చేసుకోవడానికి, ముంబాయి, కాండ్లా ఓడరేవులు అనుకూలంగా వున్నవి.

4. **అనుకూలమైన వాతావరణం:**
నూలు పోగులు తెగిపోకుండా విడివిడిగా రావడానికి తేమతో కూడిన వాతావరణం ఇక్కడ కలదు.

5. **అవసరమైన విద్యుత్ లభించుట:**
దగ్గరలోని విద్యుత్ కేంద్రాల నుండి పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ లభిస్తున్నది.




6. **పెట్టుబడి సమకూరుట:**
ఇక్కడి బ్యాంకులు పెట్టుబడిని సమకూరుస్తున్నాయి.

7. **నైపుణ్యంగల శ్రామికుల లభ్యత:**
ఈ ప్రాంతంలో చౌకైన, నైపుణ్యం గల, నైపుణ్యం లేని శ్రామికులు లభిస్తున్నారు.

8. **మార్కెట్ సదుపాయం:**
ఎగుమతి, దిగుమతులకు ఓడరేవు సౌకర్యం, పాశ్చాత్య దేశాలలో విస్తృతమైన మార్కెట్‌లు ఇచ్చటి వస్త్ర పరిశ్రమకు అనుకూలంగా వున్నది.

K. S. BOOKS BY K. SURESH - 9441275926